
సింగరాయకొండ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..


ప్రకాశం పంతులు ముని మనవడు హనుమంతరావుకు సన్మానం


సీఎస్‌పురంలో జెండావందనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు, నాయకులు


పామూరు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జెండావందనం చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ.

మదినిండా మువ్వన్నెల జెండా


పీసీపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ అత్యల జపన్య


మర్రిపూడిలో 300 అడుగుల జాతీయ జెండా ర్యాలీ


కొండపి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..


కనిగిరిలో జెండా ఆవిష్కరణలో దద్దాల నారాయణ, ఇతర నేతలు

సింగరాయకొండ: స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ఇతర ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. రావూరి ప్రభావతి, షేక్ మహమ్మద్‌భాషా, సుదర్శి వెంకట్రావు, గాదంశెట్టి గుప్తా, పాలూరి శ్రీనివాసులరెడ్డి, యనమల మాధవి, చుక్కా కిరణ్‌కుమార్, బుజ్జమ్మ, అంబటి ప్రసాద్, సోమిశెట్టి సురేష్, కోమిట్ల వెంకారెడ్డి, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, షేక్ నౌషాద్, మాదాల శంకర్, సయ్యద్ ఆబిద్‌ఆలీ, షేక్ అబ్దుల్లా, నూకసాని ప్రసాద్, నాగార్జునరెడ్డి, నరేష్, షేక్ అల్లాభక్షు, దాసరి శేషయ్య పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్, సర్కిల్ కార్యాలయం, ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్, రెవెన్యూ, మండల పరిషత్, సింగరాయకొండ గ్రామ పంచాయతీ, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయజెండాను ఎగురవేశారు.

మర్రిపూడి: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో వాకా వెంకటరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎమ్మార్సీ భవనం, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ వైద్యశాల, పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. సుమారు 300 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు ఎంపీడీఓ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఇనుకొల్లు సుబ్బారెడ్డి, బోద రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, వై శ్రీనివాసులు, సర్పంచ్ కె.భాస్కర్, ఖాశీంపీరా, రాగూర్‌వలి, ఎస్సై సురేష్‌బాబు, బీఎల్ఎన్ శాస్త్రి, ఎంపీటీసీ చిరంజీవి పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అనూక్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, దాత వెలగపూడి శ్రీనివాసులు, పొన్నలూరు హైస్కూల్‌లోని మహాత్మాగాంధీ, స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండపి విశ్వేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు గుమ్మళ్ల వెంకట్రావు, మండవ రామయ్య, మురళీ, ప్రసాద్ పాల్గొన్నారు.

కొండపి: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, రామయ్య, వన్నూరు, కోర్నేలు శివరాం, నారాయణ, కొండారెడ్డి, ఇసాక్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.


అనంతవరం సచివాలయంలో జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ ఉప్పలపాటి రామరాజు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోటరాజు హాజరు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పంచాయతీరాజ్ డీఈ రవిబాబు, ఏఈ ప్రసాద్, ఏపీఎం గోపీనాథ్, ఎంఈఓ 2 రామారావు, ఐసీడీసీఎస్ సీడీపీఓ సుశీలాదేవి, సూపర్‌వైజర్ విక్టోరియా రాణి, ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శీలం శ్రీనివాసరావు జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. సర్కిల్ కార్యాలయంలో సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో, పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రేమ్‌కుమార్, ఐసీడీసీఎస్ కార్యాలయంలో సీడీపీఓ సుశీలాదేవి, పంచాయతీరాజ్ డీఇ కార్యాలయంలో డీఈ రవిబాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముప్పవరంలో హెచ్ఎం కోటిరెడ్డి ఆధ్వర్యంలో, ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ స్వామిదాస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా జెండా వందనం చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రాఘవేంద్ర శర్మ, గుండపనేని రామ్మూర్తి, సర్పంచ్ దయామని, ఉపసర్పంచ్ పూసపాటి వెంకటేశ్వరరెడ్డి, పాలవెల్లి శంకర్ రెడ్డి, మల్లికార్జున, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.


మర్రిపూడిలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి


పొన్నలూరులో జెండా వందన చేస్తున్న ఎంపీపీ మాధవరావు

టంగుటూరు: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రెవెన్యూ, పరిషత్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశఆరు. వేలం కేంద్రంలో వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నాగమల్లేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం, జమ్ములపాలెం సచివాలయంలో సర్పంచ్ ఉప్పలపాటి శివరామ రాజు, రావూరి స్నేహ జెండా ఎగురవేశారు. కందులూరు ప్రభుత్వ పాఠశాలలో మన్నం వెంకయ్య, ఉప్పలపాటి రామరాజు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మురళి, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ఉపాధి హామీ పథకం, ఐకేపీ కార్యాలయం, ఎంఈఓ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయజెండాను ఎగురవేసి వందనం చేశారు.

కనిగిరిరూరల్: ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్య్ర ఫలాలని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. దద్దాల నారాయణ మాట్లాడుతూ జాతీయ నేతల స్ఫూర్తితో యువత ముందుడగు వేయాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి కనుమరుగయ్యాయని విమర్శించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో మహనీయుల త్యాగాల స్ఫూర్తిని కొనియాడారు. మహిళా విభాగం అధ్యక్షురాలు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, తమ్మినేని సుజాత, ఎ నాగమణి, ఆవుల భాస్కర్‌రెడ్డి, సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి, డాక్టర్ ఎస్కే రసూల్, జెడ్పీటీసీ ఒకేరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జి.బొర్రారెడ్డి, యక్కంటి శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సిరుపవెంకట గోవర్ధన్‌రెడ్డి, తూము వెంకట కృష్ణారెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, మండాది కృష్ణారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, ఎస్కే ఖాజా, కస్తాల బాలాజీ, చింతం శ్రీను, గూడూరి లింకన్, దాసరి మురళీ, దేవకి రాజీవ్, కంటు గురవయ్య, ఎర్రబల్లి దేవరాజ్, రాచర్ల నరేష్, డీవీ సుబ్రహ్మణ్యం, వెంగళరావు గుప్తా, మూలే రాజశేఖరరెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, చింతం గుంట్ల కిషోర్, పలుకూరి భాస్కర్, ముల్లంగి శ్రీహరిరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిరూరల్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను చైర్మన్ అబ్దుల్ గఫార్ ఎగుర వేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు హెల్త్ కిట్స్‌ను కమిషనర్ పి. కృష్ణ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, మేనేజర్ ప్రసాద్, శానటరీఇన్స్ పెక్టర్ నాయబ్ రసూల్, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, రామనబోయిన శ్రీనివాసుల యాదవ్, దేవకి రాజీవ్, దేవరాజు, మోప్మా, సచివాలయ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. పాఠశాలల్లో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతలూరి ప్రకాశం జాతీయ జెండాను ఎగురవేశారు. దిరిశవంచ హైస్కూల్‌లో విద్యార్థులకు ఎంపీటీసీ రంగబాబు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

వెలిగండ్లలో జెడ్పీటీసీల సంఘ అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మమ్మ జెండా ఆవిష్కరణలు చేశారు. గుడిపాటిపల్లి పంచాయతీలో సర్పంచ్ కటికల రిబ్కా వెంకట రత్నం జాతీయ జెండాను ఆవిష్కరించారు. విజేతలకు బహుమతులు అందచేశారు.మాజీ జడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, చిలక వెంకటేశ్వరరెడ్డి, కటికల వెంకటరత్నం, పొల్లా సుబ్రహ్మణ్యం, గజ్జల వెంకటరెడ్డి, గంజి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

హనుమంతునిపాడులో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ గాయం సావిత్రి, ఎంపీడీఓ హనుమంతరావు, తహసీల్దార్ నాగుల్ మీరా, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ రాజారావు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండలంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అత్యాల జపన్య, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఉష, పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ రామచంద్రారెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈఓలు శ్రీనివాసచారి, సంజీవ్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భ,గా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వెంగళాయపల్లి ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఎస్ఎంసీ చైర్మన్ రామాంజనేయులు, సర్పంచ్ కరయం తిరుపతయ్య అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు.

పామూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ కార్యాలయంవద్ద పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు సెంట్రింగ్‌చాంద్‌బాషా, కల్లూరి రామిరెడ్డిలు, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆర్.వాసుదేవరావు సర్కిల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లో కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, సింగిల్‌విండో కార్యాలయంలో ఉప్పలపాటి హరిబాబు, వైద్యశాలలో డాక్టర్ ప్రవీణ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి జెండాకు వందన చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సీఐ య.భీమానాయక్, ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య, ఎస్సై కిషోర్‌బాబు, డిప్యూటీ ఎంపీడీఓ కే.సుందరరామయ్య, నరసింహారావు, వైఎస్. ఎంపీపీ ఏసురత్నం కోఆప్షన్ నాయబ్‌రసూల్, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, చల్లా సుబ్బారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నేతలు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, ఉప్పలపాడు ఎంపీయూపీలో వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్, సర్పంచ్ యంబటి ప్రవీణ్, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ షేక్.హేస్సేన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎం వెంకటేశ్వరనాయక్, కేజీబీవీలో ప్రిన్సిపాల్ షేక్.రేష్మ, సింగిల్‌విండో కార్యాలయంలో చెరుకుపల్లి వెంకటరెడ్డి, కదిరిబాబూరావు విద్యాసంస్థలో సీపీ, కార్యదర్శి కదిరి పార్థసారది జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య, ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, వి.బ్రహ్మానందరెడ్డి, టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య, సర్పంచ్ బొట్లా చిరంజీవి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


కేబీఆర్ విద్యసంస్థలో జెండా వందనం


కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో..


హనుమంతునిపాడులో జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎంపీపీ


వెలిగండ్లలో జెండా ఆవిష్కరణలో జెడ్పీటీసీ, ఎంపీపీ

రాష్ట్రంలో నరకాసుర పాలన


మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్, పక్కన పార్టీ నేతలు

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చంద్రబాబు
- అధికారం అండతో ఉప ఎన్నికల్లో దౌర్జన్యకాండ
- వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ ధ్వజం

కనిగిరిరూరల్: కూటమి నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్రంలో నరకాసుర పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్ర అని చెప్పుకునే చంద్రబాబు పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఘాటుగా విమర్శించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిపించాల్సిన పోలీసులు, అధికార యంత్రాంగం అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారని మండిపడ్డారు. డీఐజీ, డీఎస్పీ స్థాయి అధికారు సైతం బాధ్యతను విస్మరించి.. ఏకపక్షంగా వ్యవహరించారని ఘాటుగా విమర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో వైఎస్సార్ సీపీ ఏజెంట్లను కూడా కూర్చోనివ్వ లేదంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కలెక్టర్ ఉన్న పోలింగ్ బూత్‌లోనే దొంగ ఓట్లు పడ్డాయని వివరించారు. జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం, ప్రాంతాలకు చెందిన టీడీపీ నేతలు దొంగ ఓట్లు వేశారనేందుకు ప్రభుత్వం విడుదల చేసిన ఫొటోలు, వీడియోలే నిదర్శనమన్నారు. మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధారాలను, సాక్ష్యాలను బయట పెట్టినప్పటికి ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు.కూటమి దుష్ట పాలనను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో తగు బుద్ధి చెప్తారన్నారు. అత్యంత దారుణంగా, దౌర్జన్యంగా నిర్వహించిన పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేసి కేంద్ర బలగాల ఆధ్వర్యంలో తిరిగి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు, ఆవుల భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, తూము కృష్ణారెడ్డి, తమ్మినేని సుజాత రెడ్డి, పిల్లిలక్ష్మీ నారాయణరెడ్డి, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, రామనబోయిన శ్రీను, చింతంగుంట్ల కిషోర్, జీ బొర్రారెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, డాక్టర్ నాయబ్ రసూల్, ఎం నాగమణి, రాజశేఖరరెడ్డి, మూలే రాజశేఖరరెడ్డి, యక్కంటి శ్రీను, దాసరి మురళి, చింతం శ్రీను, అబ్రహం లింకన్, ఎస్కే ఖాజామొహిద్దీన్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు


ఉప్పలపాడులో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న దద్దాల, ఇతర నేతలు

- వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ

సీఎస్‌పురం(పామూరు): మోసపూరిత హామీలతోనే గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వానికి త్వరలోనే భంగపాటు తప్పదని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని ఉప్పలపాడు, రాజుపాలెం గ్రామాల్లో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్, సర్పంచ్‌లు యంబడి ప్రవీణ్, పందిళ్ల నాగమణి అధ్యక్షతన బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ, రీకాల్ బాబూస్ మ్యానిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చించిన ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల మండల, స్థానిక నాయకులతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రచార పత్రాలను క్యూఆర్ కోడ్ స్కాన్ పత్రాలను అందజేశారు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయడంద్వారా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలు మొత్తం కనిపిస్తాయని, వీటన్నిటిపై కూటమి నేతలను ప్రజలంతా ప్రశ్నించాలన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా ముఖ్యమంత్రిగా జగనన్న లక్ష్యంతోనే సైనికుల్లా పనిచేయాలని, జగనన్న సీయంగా ఉంటేనే అర్హులందరికి సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై 14 నెలల పాలనలోనే ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, దీంతో పోలీసుల పహారాలోనే గ్రామాల్లో పర్యటనలు చేయాల్సిన దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య, సర్పంచ్‌లు యంబడి ప్రవీణ్, పందిళ్ల నాగమణి, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, డాక్టర్ షేక్.గౌస్‌బాషా, పులి రామచంద్రారెడ్డి, పులి శేఖర్‌రెడ్డి, మాల్యాద్రిరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, జి.ఆదినారాయణరెడ్డి, మోరం మురార్జి, యస్.ఆటేలయ్య, బొర్రాజు రమణయ్య, బసివి చంద్రశేఖర్, పిన్నిక మాధవ, ముడుమాల నారాయణరెడ్డి, సిద్ధు వెంకటరెడ్డి, చోడా రాజారెడ్డి, చెరుకుపల్లి రాధాకష్ణారెడ్డి, మొనపాటి భాను తేజ, వేల్పుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దావులూరి ఆదాం మృతి తీరని లోటు

కొండపి: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ డాక్టర్స్ విభాగం అధ్యక్షుడు దావులూరి ఆదాం మృతి పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. అనారోగ్యంతో దావులూరి ఆదాం గురువారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆదిమూలపు శుక్రవారం ఆదాం స్వగృహానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు, పాటిబండ్ల కోటేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.


పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఆదిమూలపు సురేష్

విద్యా సామగ్రి అందజేత

పొన్నలూరు: స్థానిక జెడ్పీ పాఠశాలలో దాత వెలగపూడి శ్రీనివాసులు రూ.50 వేలతో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, విద్యా సామగ్రి అందజేశారు. గతంలో రూ.3 లక్షలతో పాఠశాలలో మంచినీటి వసతి, మహనీయుల విగ్రహాలను పెట్టించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, గుమ్మళ్ల వెంకట్రావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


విద్యార్థినికి నోట్ పుస్తకాలు అందజేస్తున్న దాత శ్రీనివాసులు

భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

జరుగుమల్లి(సింగరాయకొండ): మండలంలోని కామేపల్లి పోలేరమ్మతల్లి దేవస్థానంలో శ్రావణ మాస శుక్రవారం పర్వదినం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో 480 మంది మహిళలు పాల్గొని వ్రతాలు చేశారు. వ్రతాల్లో పాల్గొన్న మహిళలకు అమ్మవారి ఫొటో, అమ్మవారి డాలర్, పసుపు, కుంకుమ, జాకెట్, కంకణం, గంధం, అరటిపండ్లు, ప్రసాదం ఉచితంగా అందజేశామని ఈఓ తెలిపారు.

గుండెపోటుతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

ఉలవపాడు: గుండెపోటుతో మన్నేటికోట గ్రామానికి చెందిన ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు మృతి చెందాడు. ఆయన 18 ఏళ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి గుండెపోటు రావడంతో వైద్యశాలకు తీసుకెళ్తుండగా మృతి చెందాడు. మృతదేహాన్ని ఎంపీడీఓ సురేష్, ఏపీడీ బాబూరావు, ఏపీఓ అబ్దుల్లాలు సందర్శించి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల కోసం రూ.15 వేలు అందించారు.